RNI No.APTEL/2011/38267

# ప్రత్యక్ష సాక్షి

తెలుగు దినపత్రిక

సంపుటి : 16 సంచిక : 076 గురువారం 01-10-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

## తాడిచర్లలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

**మల్హర్ , ప్రత్యక్ష సాక్షి**



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ బండి స్వామి, జీపీ సెక్రటరీ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ వినయ్ కార్మికులకు బీపీ, షుగర్ మరియు ఇతర ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక పరీక్షలు చేసి, తగిన వైద్య సలహాలు అందించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే కార్మికులు తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ పెట్టాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు





**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

హసన్పర్తి పీఏసీఎస్ సర్వసభ్య సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పీఏసీఎస్ చైర్మన్ పింగళి వెంకటరెడ్డి తో పాటు నూతన పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించి అభినం దనలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్య మని అన్నారు.ఎల్నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు వచ్చినప్పటికీ రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుం దని తెలిపారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాగునీరు, పంటల కొనుగోలు తదితర అంశాల్లో ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసు కుంటుందని పేర్కొన్నారు.. రైతులు ఎలాంటి అపోహలకు గురికావద్దని, ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలు, కుట్రలను నమ్మ వద్దని ఎమ్మెల్యే సూచించారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సహకార సంఘాల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందేలా నూతన పాలకవర్గం కృషి చేయాలని ఆకాంక్షించా రు.పీఏసీఎస్‌లు రైతులకు ఆర్థికంగా, వ్యవసా యపరంగా అండగా నిలిచే కీలక సంస్థలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల కు రుణాలు, వ్యవసాయ అవసరాలకు సంబంధించిన సేవలు సకాలంలో అందేలా పాలకవర్గం పనిచేయాలని సూచించారు.. రైతుల సమస్య లను ఎప్పటికప్పుడు తెలుసు కుని వాటి పరిష్కా రానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ నూతన చైర్మన్ పింగళి వెంకటరెడ్డి, పాలకవర్గ సభ్యు లు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,66వ డివిజన్ అధ్యక్షులు గొర్రె కిరణ్, ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు,మల్లారెడ్డిపల్లి పాక్స్ చైర్మన్ కుమార్, జిల్లా, మండల డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## చోటా నాయకులు..!! బడా ఆలోచనలు..!!

### పార్టీ మారదామా అదే పార్టీలో ఉందామా తలలు పట్టుకుంటున్న బడా నాయకులు..

**ఎమ్.లక్ష్మి - ప్రత్యక్ష సాక్షి (కూకట్ పల్లి)**

కూకట్ పల్లి నియోజకవర్గంలో నిన్న మొన్నటి వరకు బడా నాయకుల వెంట వైట్ అండ్ వైట్ వేసుకుని అన్నా అన్నా అంటూ తిరిగిన చోటా నాయకులు ఇప్పుడు పెద్ద పెద్ద ఆలోచనలు చేస్తున్నట్లు సమాచారం. సైబరా బాద్ మున్సిపల్ కార్పొరేషన్ పుణ్యమా అని డివిజన్లు పెరగడంతో ప్రతి ఒక్కళ్ళు కార్పొరేటర్ సీటు కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలియజేస్తోంది.

ఎంతకాలం అన్నా అన్నా అంటూ అనుచరులుగా తిరుగుదాం మనం కూడా కార్పొరేటర్ అవుదాం అన్న స్థాయిలో పైరవీలు చేస్తున్నట్లు బడా నాయకులకు సమాచారం అందడంతో ప్రతి ఒక్కరిని చేరదీసి బుజ్జగిస్తున్నట్లు సమాచారం. ఇదే సరైన సమయం మనం ఏ పార్టీలో ఉందాం అంటూ చోటా నాయకులు ఆలోచనలు పెద్దగా బడా ఆలోచనలు చేస్తున్నట్లు గమనించిన నాయకులు వారిని వివరించి మాజీలకు తాజాగా సపోర్ట్ చేసి ప్రయత్నాన్ని పూరిస్తున్నారు అయినప్పటికీ ఎటువంటి ప్రయోజనం ఉండడం లేదని ఆవేదన చెందుతున్నారు.

ఇప్పటికే కార్పొరేటర్ల పదవీకాలం ముగియడంతో తాజా కార్పొరేటర్లు ఎవరూ లేరు కాబట్టి మాజీ కార్పొరేటర్ వారి హవా కొనసాగిస్తున్నారు ఇదే అదునుగా కొందరు చోట నాయకులు వారు కూడా రాబోయే రోజులు కార్పొరేటర్ రేసులో లో ఉన్నట్లు చాప కింద నీరు లాగా ప్రచారం చేసుకుంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానికంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఉండడంతో కాంగ్రెస్ ఒకపక్క



బి ఆర్ఎస్ ఒకపక్క పోటా పోటీగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు సందట్లో సడెమియా అంటూ జనసేన పార్టీ సైతం వారి ప్రాబల్యాన్ని చాటుకుంటూ ముందుకెళుతున్నారు. మేము సైతం అంటూ బిజెపి నాయకులు సైతం ప్రజల్లోకి వెళ్లి ప్రయత్నాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. కొందరు ప్రారంభోత్సవాల పేరుతో కొందరు అభినందనలు పేరుతో మరికొందరు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలకు దగ్గరవుతున్నారు. ఏది ఏమైనప్పటికీ సర్ ప్రక్రియతో ఓటర్లు చీలిపోవడం కొందరు ఓటర్లు నమోదు చేసుకోకపోవడం కొందరు జిల్లాల్లోకి మార్పించుకోవడంతో ఓటర్ల సంఖ్య కూడా తగ్గుతుండడం కొంత ఆందోళనకు గురిచేస్తుంది. ఏది ఏమైనా ఓటు బ్యాంకు ను తమకు అనువుగా మలుచుకోవడానికి చోటా నాయకులు బడా ఆలోచన చేస్తున్నట్లు ప్రజలు చెప్పుకుంటున్నారు. పక్కనున్న వారే ప్రత్యక్ష సాక్షులుగా ఈ విషయాన్ని ముందుకు తీసుకెళుతున్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదును విజయవంతం చేయాలి..

### అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయిం చాలి...దాస్యం వినయ్ భాస్కర్



**సాయి.. ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహిం చారు. హనుమకొండలోని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ నివాసంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతి నిధులు, పార్టీ శ్రేణులు పాల్గొని ఓటరు నమోదు కార్యక్రమంపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబం ధించి అర్హత కలిగిన పట్టభద్రు లందరూ తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకునేలా క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహిం చాలని నాయకులకు సూచించారు. ప్రతి డివిజన్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అర్హులైన పట్టభద్రులను గుర్తించి, వారికి ఓటరు నమోదు ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని నిర్ణయించారు.దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు నమోదుకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని అన్నారు. అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించే విధంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చా రు. ఓటరు నమోదు ప్రక్రియకు సంబంధించి పట్టభద్రులకు ఎలాంటి సందేహాలు ఉన్నా వాటిని నివృత్తి చేస్తూ, అవసరమైన సమాచారాన్ని అందించాలని సూచించారు.పార్టీ నాయకులు సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని ఓటరు నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని, ప్రతి అర్హుడిని ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. పట్టభద్రుల సమస్యలు, వారి హక్కులు, ప్రజాస్వామ్య ప్రక్రియలో వారి భాగస్వామ్యం వంటి అంశాలపై కూడా విస్తృతంగా అవగాహన కల్పించాలని నాయకులు చర్చించారు.ఈ సమావేశంలో మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి,మాజీ కార్పొరే టర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, మాజీ డివిజన్ ప్రెసిడెంట్లు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## మందమర్రి పట్టణ బాలికల పాఠశాలలో పనిచేయని వాటర్ ప్లాంట్..



**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు త్రాగు నీటిని అందించే వాటర్ ప్లాంట్ పనిచేయకపోవడంతో బాలికలు తీవ్రఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రజా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ అజిముద్దీన్ పాఠశాలను సందర్శించి వాటర్ ప్లాంట్ పనిచేయకపోవడాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో వందలాది బాలికలు చదువుకుంటున్నారని వారికిఅత్యవసరమైనటువంటి త్రాగునీరు అందించే వాటర్ ప్లాంట్ పనిచేయకుండా మూలన పడి ఉందని అధికారులు చొరవ తీసుకొని వాటర్ ప్లాంట్ ను మరమత్తులు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై అధికారులకు ప్రజా వెల్ఫేర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రీడ ఎంపికలు.. యోగ, హాకీ క్రీడల ఎంపిక..

**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో బుధవారం రోజున 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ హాకీ మరియు యోగాసనాల పోటీలలో ఈరోజు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సరిత రెడ్డి హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆటలలో పాల్గొనే విద్యార్థులు చురుకుగా ఉంటారని చక్కటి క్రమశిక్షణ కలిగి ఉంటారని మంచి ఆరోగ్య స్థితి కలిగి ఉంటారని మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో జాతీయ స్థాయిలో వరంగల్ కి మంచి పేరు తేవాలని క్రీడాకారులను అభినందించారు, ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ పుల్ల అనిల్ కుమార్ మరియు తెలంగాణ రాష్ట్రా యోగా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ యోగ గురువు బొలిశెట్టి కమలాకర్, వరంగల్ జిల్లాయోగా కన్వీనర్ పాకాల రవీందర్, వరంగల్ జిల్లా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు,



హనుమకొండ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, హనుమకొండ ఎస్ జి ఎఫ్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ వాసుదేవరావు, PETATS వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జలగం రఘువీర్. జడ్జిలుగా వ్యవహరించినటువంటి డాక్టర్ శ్రీనివాస్, కుందే కిరణ్ మహ్మద్ పాషా రజిత కిషన్ నాయక్ మరియు వ్యాయామ విద్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు హైదరాబాద్ పబ్లిక్ స్కూలు ఫిజికల్ డైరెక్టర్ ఆసిఫ్ ఇక్బాల్ పాల్గొని విజయవంతం చేశారు.

## రహదారికి అడ్డుగా పెరిగిన మొక్కల తొలగింపు

**మల్హర్,ప్రత్యక్ష సాక్షి**

మండలంలోని పెద్దతూండ్ల గ్రామం నుండి గాదంపల్లికి వెళ్లే రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు, చెట్ల కొమ్మలతో రహదారి ఇరుకుగా మారింది. దీంతో పెద్దతూండ్ల గ్రామపంచాయతీ సర్పంచ్ బండారి నర్సింగం చొరవతో ట్రాక్టర్ ఫ్రంట్ బ్లేడ్ సహాయంతో బుధవారం రహదారికి ఇరువైపులా పెరిగిన మొక్కలు, కొమ్మలను తొలగించి రహదారిని వెడల్పు చేశారు.దీంతో వాహనాల రాకపోకలకు మార్గం సుగమమైంది. ప్రజల సౌకర్యార్థం చర్యలు చేపట్టిన సర్పంచ్ బండారి నర్సింగం,గ్రామపంచాయతీ పాలకవర్గానికి స్థానికులు ప్రత్యక కృతజ్ఞతలు తెలిపారు.



## ముందు చూపులేని డిప్యూటేషన్లతో నష్టపోతున్న కెమిస్ట్‌లు : సిఐటియు



**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు ఎస్. వెంకట స్వామి రీజినల్ ల్యాబ్ లోని పలువురిని కలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థకు లాభాలు తేవడంలో క్వాలిటీ డిపార్ట్మెంట్ పాత్ర చాలా ముఖ్యమైనదని అలాంటి క్వాలిటీ డిపార్టుమెంటులో సూపర్వైజర్లుగా పనిచేస్తున్న కెమిస్టను ఉన్నతాధికారులు వారి ముందుచూపు లేకుండా ఇష్టానుసారం డిప్టేషన్లు ఇవ్వడం సరైనది కాదని పోస్టులు ఎక్కువగా ఉన్నప్పటికీ కొద్ది పోస్టులు మాత్రమే చూపి నోటిఫికేషన్ ఇచ్చి రిక్రూట్ చేసుకుని ట్రైనింగు పేరిట తీసుకొని ట్రైనింగ్ కాకుండా షిఫ్టులలో చేయించుకోవడం సరైనది కాదన్నారు. ఇప్పటికే కొందరినీ నైనీకి డిప్యూటేషన్ పంపారని మరికొందరిని వారి పక్క ఏరియాలో కాకుండా కాల పరిమితి లేకుండా ఇతర దూర ఏరియాలకు డిప్యూటేషన్ పంపి ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదన్నారు. డిప్యూటేషన్లలో ఒక విధానం అంటూ పాటించకుండా పంపారని, సరిపోయే కెమిస్టు ఉన్న వద్ద కూడా అదనంగా పంపారని లేని చోట లేకుండా ఉన్న తీరును పట్టి చూస్తే అధికారులు అత్యుత్సాహానికి ఇది నిలువుటద్దం పడుతుందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా డిప్టేషన్ లపై యాజమాన్యం పునః సమీక్షించుకొని వారి యధా స్థానాలకు పంపి ఇప్పుడున్న ఖాళీల కనుగుణంగా మళ్ళీ కొత్త నోటిఫికేషన్ సింగరేణి కొరకు నైని కొరకు వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పాఠశాల క్రీడలను ప్రారంభించిన మంథని మున్సిపాల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్..

**టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి మంథని రూరల్**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పాఠశాలల క్రీడల లో భాగంగా మంథని ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంత్రి శ్రీధర్ బాబు, నిర్మించినటువంటి సింథటిక్ లోపట అండర్ 14 అండర్ 17 బాల బాలికల లాంటి నిస్ పోటీలను మంథని మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ ఒడ్నాల శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు ఇందులో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు ఇందులో ఎంపికైన క్రీడాకారులు అక్టోబర్ 12వ తేదీన హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని మంథని జోన్ సెక్రెటరీ మరియు పెద్దపెల్లి జిల్లా ఎస్జీఎఫ్ సెక్రెటరీ శ్రీ కనకొండ లక్ష్మణ్, ఆర్గనైజర్ కొమ్మురాజు శ్రీనివాస్, తెలిపారు, ముఖ్య అతిథి వోడ్నాల శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో నిర్మించినటువంటి ఈ సింథటిక్ టెన్నిస్ కోర్ట్ ఇక్కడ క్రీడాకాల్ల అభివృద్ధి పరిచి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేటట్టు ఉపయోగాలు తీసుకు వస్తున్నటువంటి నిర్వాహకులను అభినందించారు అంతేకాకుండా ఇక్కడ క్రీడాకారులు అందరు కూడా జాతీయస్థాయిలో రాణించాలని వారు అభిలాషించారు అంతేకాకుండా ఇకముందు జరిగే క్రీడలన్నింటికీ కూడా ధనవంతు సహాయ శాఖ ల అందిస్తానని తెలిపారు మరియు ఈరోజు నిర్వహించినటువంటి క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు అల్పాహారాన్ని అందించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, స్థానిక 3.వ వార్డు కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్, వ్యాయమ( పిటి) ఉపాధ్యాయులు కె.శ్రీనివాస్, సమ్మయ్య, రవి సార్. క్రీడాకారులు క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఖుతుబోద్దీన్ పాషా..



**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మెట్‌పల్లి పట్టణానికి చెందిన మైనారిటీ నాయకుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ను నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. టిపిసిసి డెలిగేట్ మెంబర్ సుజిత్ రావుహూహూనేతృత్వంలో కాంగ్రెస్ అధిష్టానం ఈ మేరకు నిర్ణయం తీసుకోగా పాషా కు నియామక ఉత్తర్వులు అందజేశారు. రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండేహూహూపాషా జిల్లా స్థాయి పదవిని కైవసం చేసుకోవడం పట్ల నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఇంతటి కీలక బాధ్యతలను అప్పగించినందుకు రాష్ట్ర కాంగ్రెస్ నాయక త్వానికి పాషా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డు స్థాయి నుంచి తనను గమనించి జిల్లా స్థాయిలో ఈ గుర్తింపు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండాహూహూపార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కష్టపడతానని కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గంలో తార స్థాయికి చేరవేర్చడమే తన లక్ష్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు..

వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి, పార్టీ శ్రేణుల సంక్షేమానికి నిరంతరం అందుబాటులో ఉంటానని పాషా స్పష్టం చేశారుహూహూతన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు శ్రీధర్ బాబు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి లకుహూహూకృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలోటీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణహూహూమల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి మండల ఫిషర్మన్ అధ్యక్షుడు రోడ్డ రాజు ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్‌హూహూపాత దాంరాజ్ పల్లి ఉప సర్పంచ్ ఇప్పపల్లి గణేష్,కల్లెడ గంగాధర్ ఏలేటి వినోద్ రెడ్డి బైండ్ల శ్రీకాంత్ గూడ సోల్లు ముత్యం రెడ్డి,గోపిడి నరేష్,కళ్ళెం శ్రీను ఎట్టం మల్లేష్,సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ లావాదేవీల్లో అప్రమత్తత అవసరం..

## కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ కె. ఉదయశ్రీ





**టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి మంథని రూరల్**

బ్యాంకింగ్ లావాదేవీలు, డిజిటల్ చెల్లింపుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ కె. ఉదయశ్రీ సూచించారు. బుధవారం మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ కె.ఉదయశ్రీ మాట్లాడుతూ లోన్ యాప్‌లు, లాటరీలు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, విదేశీ ప్రయాణాలు, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు, పాన్ కార్డు అప్‌డేట్, ఆధార్ కార్డు లింకేజీ పేరుతో వచ్చే అనుమానాస్పద మెసేజ్‌లు, లింక్‌లను నమ్మవద్దని సూచించారు. ఓటీపీలు, ఏటీఎం పిన్‌లు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించవద్దన్నారు. గూగుల్‌లో లోన్ యాప్‌ల కోసం వెతకడం చేయవద్దని, సైబర్ నేరగాళ్లు ఆశ, భయం అనే అంశాలను ఆసరాగా చేసుకుని ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. డెబిట్, క్రెడిట్ కార్డులను ఉపయోగించే సమయంలో కూడా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. బ్యాంకు ఖాతాదారులు తమ కేవైసీ వివరాలను ఎప్పటికప్పుడు సమర్పించాలని కోరారు.

రైతుల వ్యవసాయ అవసరాల కోసం పంట రుణాలు అందించేందుకు బ్యాంకు ఎల్లప్పుడూ ముందుంటుందని, కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణాలు అందిస్తున్నామని తెలిపారు. పాడి పశువులు, గొర్రెలు, పండ్ల తోటలు, ఆయిల్‌పామ్ తోటలు, పాలీహౌస్‌లు, పవర్ టిల్లర్లు, గోదాములు, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, గోల్డ్ లోన్లు, స్వయం సహాయక సంఘాలు, గృహ నిర్మాణం, వ్యాపారాలు, వ్యక్తిగత రుణాలు, విదేశీ విద్య తదితర అవసరాలకు వివిధ రకాల రుణ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

సహకార బ్యాంకు ద్వారా యూపీఐ, ఐఎంపీఎస్, గూగుల్ పే, ఫోన్ పే తదితర డిజిటల్ సేవలు అందుబాటులో ఉన్నాయని, నగదు రహిత లావాదేవీలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు.అలాగే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనకు రూ.436, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనకు రూ.20 చెల్లించి బీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సహకార బ్యాంకు యందు అత్యధికంగా 8 శాతం వడ్డీ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థిక, జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు సహకార బ్యాంకు, సహకార సంఘాల ద్వారా అందిస్తున్న రుణాలను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందుగా రమేష్ టీం బుర్ర కథ ద్వారా అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సర్పంచ్ తోట పోచయ్య, ఉపసర్పంచ్ కీర్తి సాయి, కేడీసీసీ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ సందెబోయిన శ్రీనివాస్, ఎఫ్ ఎల్ సి మోహన్ రావు, బ్యాంకు సిబ్బంది మహేశ్వరి, సహకార సంఘం సిబ్బంది నారామల్ల విద్యాసాగర్, పైడాకుల రాకేష్,, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మంథని నూతన మార్కెట్ పనులు

## మూడు రోజులో ప్రారంభిస్తాం : మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

**టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి మంథని రూలర్**

పెద్దపెల్లి జిల్లా మంథని మున్సిపల్ కార్యాలయములో బుధవారం మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ ఎన్.మనోహర్,కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కార్యాలయమునకు అవసరమగు అంశాలు : బతుకమ్మ ఆడు ప్రదేశములలో గ్రావెల్ పోయించడం. బతుకమ్మ నిమజ్జనం చేయు చెరువుల వద్ద లైటింగ్ ఏర్పాట్లు.. దసరా పండుగ సందర్భంగా లక్ష్మి నారాయణ స్వామి దేవాలయం నుండి జమ్మి చెట్టు వరకు వద్ద లైటింగ్ మరియు సుదరీకరణ కార్యకమములు. కౌన్సిల్ సభ్యులతో వచర్చించి ఆమోదం తీసుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మాట్లాడుతూ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో మంథని మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు.

మంథని పట్టణంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ & నాన్-వెజ్ మార్కెట్ పనులను మరో మూడు రోజుల్లో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అలాగే వచ్చే సంవత్సరం జరగనున్న గోదావరి పుష్కరాల నాటికి పట్టణంలో అవసరమైన అభివృద్ధి పనులను పూర్తి చేసి, మంథని మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో నూతనంగా ఇళ్ల నిర్మాణం చేపట్టే ప్రజలు తప్పనిసరిగా 5 అడుగుల సెట్‌బ్యాక్ వదిలి నిర్మాణాలు చేపట్టాలని చైర్మన్ సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా, సెట్‌బ్యాక్ లేకుండా నిర్మించే కట్టడాలపై మున్సిపల్ నిబంధనల ప్రకారం చర్యలు



తీసుకుని, అవసరమైతే వాటిని తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు

అదేవిధంగా రాబోయే రెండు నెలల్లో మంథనిని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ కవర్లను వినియోగించే వ్యాపారస్తులకు జరిమానాలు విధించడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించిన సందర్భంలో షాప్ లైసెన్స్ రద్దు చేసే చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించడం కేవలం ప్రజలు, వ్యాపారస్తులు, అన్ని వర్గాల వారు సహకరించినప్పుడే ప్లాస్టిక్ నివారణ సాధ్యమవుతుందని చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి మంథనిని పరిశుభ్రమైన, పర్యావరణహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , పాలక సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మాచిడి రాజు గౌడ్, మద్దికట్ల స్రవంతి, పోతరబోయిన శ్రీలత, జంబోజు శ్రీమతి, లైశెట్టి రజిత, మారుపాక నిహారిక, పెంటరి రాజు, వేముల లక్ష్మి, యెల్లంకి వంశీధర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు మండల స్థాయి ఆటల పోటీలు

**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

మంథని మండలం భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు మండల స్థాయి ఆటల పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ పోటీల్లో మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన దివ్యాంగ విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో శ్రీజ రెడ్డి, ఎంఈఓ లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులను విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక, సామాజిక తదితర అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని అన్నారు. ఇతర విద్యార్థులతో సమానంగా దివ్యాంగ విద్యార్థులకు కూడా అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే మరింత ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు. దివ్యాంగ విద్యార్థులు తమలోని ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఆటల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి పెంపొందుతాయని



పేర్కొన్నారు. సమాజంలో దివ్యాంగుల పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. అనంతరం వివిధ క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించి, ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులు, విలీన విద్యా ఉపాధ్యాయులు శ్రీనివాస్, సురేష్, సౌజన్యతో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# మారేడుమిల్లిలో ఘనంగా 'స్వచ్ఛతా శ్రమదాన్'... గాలి గోపురం బస్సు షెల్టర్, ఆంజనేయస్వామి ఆలయాన్ని శుభ్రం చేసిన బీజేపీ శ్రేణులు..





**ప్రత్యక్ష సాక్షి రంపచోడవరం**

భారత ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవ మరియు నిరాటంక పాలనా ప్రస్థానాన్ని పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా సాగుతున్న 'స్వచ్ఛత హీ సేవ' కార్యక్రమంలో భాగంగా బుధవారం పోలవరం జిల్లా మారేడుమిల్లి మండలంలో బీజేపీ శ్రేణులు విస్తృత పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించాయి. మారేడుమిల్లి మండలం మల్లవరం గ్రామం వద్ద గల గాలి గోపురం బస్సు షెల్టర్ ఆవరణలో పేరుకుపోయిన చెత్తాచెదారం, మద్యం సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి, చుట్టుపక్కల పెరిగిన తుప్పలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు శ్రమదానంతో శుభ్రం చేశారు.

సుమారు 20 గ్రామాలకు చెందిన గిరిజన ప్రజలు దాదాపు 12 కిలోమీటర్ల మేర నడక దారిన ప్రయాణించి, ఈ గాలి గోపురం బస్సు షెల్టర్ నుంచే ఇతర ప్రాంతాలకు బస్సు ప్రయాణాలు సాగిస్తుంటారు. అంతటి ప్రాధాన్యత కలిగిన ఈ బస్సు షెల్టర్ కాలక్రమేణా నిరుపయోగంగా మారి, వ్యర్థాలతో నిండిపోయిన విషయాన్ని తెలుసుకున్న బీజేపీ నాయకులు తక్షణమే స్పందించారు. ప్లాస్టిక్ రహిత డ్రైవ్‌లో భాగంగా ఈ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దారు.

ఈ శ్రమదాన్ కార్యక్రమంలో భాగంగా బస్సు షెల్టర్ సమీపంలో ఉన్న ప్రసిద్ధ ఆంజనేయస్వామి దేవాలయం చుట్టూ పెరిగిన పిచ్చి తుప్పలను సైతం తొలగించి, ఆలయ ప్రాంగణాన్ని పూర్తి స్థాయిలో శుభ్రపరిచారు.మారేడుమిల్లి మండల అధ్యక్షులు కుండ్ల రామిరెడ్డి, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పోలవరం జిల్లా అధ్యక్షులు ఈక బుల్లి కొండలు దొర, బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు), జిల్లా ప్రధాన కార్యదర్శి కుండ్ల కృష్ణారెడ్డి, రంపచోడవరం మండల ప్రధాన కార్యదర్శి దాడి గనిరాజు, మండల కార్యదర్శులు కత్తుల భూమిరెడ్డి, గగనం చిన్నబ్బాయి రెడ్డి, కారుకోడి రామిరెడ్డి మరియు పార్టీ ముఖ్య నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని శ్రమదానం చేశారు.

# బీజేపీ నాయకులను ముందస్తు అరెస్ట్..

**కిషన్, ప్రత్యక్ష సాక్షి మహాదేవపూర్**

బీజేపీ రాష్ట్రఅధ్యక్షులు పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దహనాలు చేయకుండా బిజెపి నాయకులను బుధవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. నిన్న సీఎం రేవంత్ ఢిల్లీలో ఒకమీడియా సంస్థ ఇంటరాక్టివ్ సెషన్ లో రేవంత్ మాట్లాడుతూ "ఉత్తరాదిలో శ్రీరాముడిని ఎక్కువగా పూజిస్తారు, దక్షిణాదిలో శివుడిని పూజిస్తారు. శ్రీరాముడు ధనవంతుల దేవుడు, శివుడు పేదల దేవుడు, బీజేపీ ధనవంతుల పార్టీ అందుకే రాముడిని వాడుకుంటోంది" అని అన్నారు. ఇది హిందూ మనోభావాలు దెబ్బతీసేలా ఉందని బీజేపీ రాష్ట్ర అధ్య క్షుడు ఎన్. రామచందర్ రావు పిలుపు మేరకు మండల స్థాయిలో దిష్టి బొమ్మ దహనం చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ నాయకుల డిమాండ్ సీఎం తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని హిందూ




సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి. లేకపోతే మండల కేంద్రాల్లో భారీ నిరసనలు చేస్తామని ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమం లో బీజేపీ మండలం కార్యదర్శి గోర శ్రీకాంత్, బీజేపీ ప్రధాన కార్యదర్శి బొల్లం కిషన్ వున్నారు.

# ఆటో డ్రైవర్‌ల సమస్యలే ప్రధాన అజెండా: ఎండీ. ఏజాజ్

**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

మంథనిలో మైత్రి ఆటో యూనియన్ ఎన్నికలు గురువారం జరగనున్న నేపథ్యంలో ఆటో డ్రైవర్లలో ఆసక్తి నెలకొంది. యూనియన్ భవిష్యత్ కార్యాచరణ, ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు తమకు అందేలా కృషి చేసే నాయకత్వం కోసం సభ్యులు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. 2024 నుంచి 2026 వరకు మైత్రి ఆటో యూనియన్ అధ్యక్షుడిగా పనిచేసిన ఎండీ ఏజాజ్ ఈసారి ఉంగరం గుర్తుపై పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన యూనియన్ సభ్యులకు హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ పాత్రికేయుల సమావేశం లో ఏజాజ్ మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల జీవనోపాధిపై ప్రభావం చూపుతున్న సమస్యలను యూనియన్ నాయకత్వం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. యూనియన్ తరఫున డ్రైవర్ల సమస్యలను బలంగా ప్రభుత్వ దృష్టికి




తీసుకెళ్లే నాయకత్వం అవసరం ఉన్నదని అన్నారు. ఆటో డ్రైవర్లకు సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయం, వృత్తిపరమైన భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెడతామని ఆయన అన్నారు. మైత్రి ఆటో యూనియన్ ఎన్నికలు కేవలం అధ్యక్షుడి ఎంపికకే పరిమితం కాకుండా.. ఆటో డ్రైవర్ల సమస్యలను సమష్టిగా పరిష్కరించే దిశగా పని చేస్తామని అన్నారు. ఎన్నికల అనంతరం డ్రైవర్ల ప్రధాన సమస్యలపై కార్యాచరణ రూపొందించి, సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్తామని మంథని మైత్రి ఆటో యూనియన్ సభ్యులకు, ఆటో డ్రైవర్ లకు హామీ ఇచ్చారు.

# నేడు మైత్రి ఆటో యూనియన్ ఎన్నికలు..

## గెలుపు బాటలో గుర్రం గుర్తు..

**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

మంథనిలో మైత్రి ఆటో యూనియన్ ఎన్నికలు నేడు జరగనున్న నేపథ్యంలో ఆటో డ్రైవర్లలో ఉత్కంఠ నెలకొంది. యూనియన్ భవిష్యత్ కార్యాచరణ, ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు తమకు అందేలా కృషి చేసే నాయకత్వం కోసం సభ్యులు ఎదురుచూస్తున్నారు. గతంలో 2020 నుంచి 2024 వరకు మైత్రి ఆటో యూనియన్ అధ్యక్షుడిగా పనిచేసిన గడిపెల్లి శ్రీనివాస్ ఈసారి గుర్రం గుర్తుపై పోటీ చేస్తున్నట్లు తెలిపారు. గత అనుభవంతో ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన అనుచరులు చెబుతున్నారు.

ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు ఏగోలపు సమ్మయ్య గౌడ్, తుంగల రాజు పటేల్ మాట్లాడుతూ.. గత పాలనలో తమ సమస్యలకు తగిన స్థాయిలో పరిష్కారం లభించలేదని ఆరోపించారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్ల జీవనోపాధిపై ప్రభావం చూపుతున్న సమస్యలను యూనియన్ నాయకత్వం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

మహాలక్ష్మి పథకం అమలుతో తమ ఆదాయంపై ప్రభావం పడుతోందని పలువురు ఆటో డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. అయితే మహాలక్ష్మి పథకంలో మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా పేర్కొంది.

ఆటో డ్రైవర్ల జీవనోపాధిని కాపాడేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. యూనియన్ తరఫున డ్రైవర్ల సమస్యలను బలంగా




ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే నాయకత్వం అవసరం. ఆటో డ్రైవర్లకు సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయం, వృత్తిపరమైన భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి" అని వారు కోరారు. మైత్రి ఆటో యూనియన్ ఎన్నికలు కేవలం అధ్యక్షుడి ఎంపికకే పరిమితం కాకుండా.. ఆటో డ్రైవర్ల సమస్యలను సమష్టిగా పరిష్కరించే దిశగా కొత్త కార్యవర్గం పనిచేయాలనే అభిప్రాయం సభ్యుల్లో వ్యక్తమవుతోంది. ఎన్నికల అనంతరం డ్రైవర్ల ప్రధాన సమస్యలపై కార్యాచరణ రూపొందించి సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లాలని మంథని మైత్రి ఆటో యూనియన్ డ్రైవర్లు కోరుతున్నారు.



ఈ ఆహారాలను రోజూ తీసుకుంటే

## మీ ఊపిరితిత్తులు ఎల్లప్పుడూ

# ఆరోగ్యంగా ఉంటాయి..!

మన శరీర కణాలకు ఆక్సిజన్‌ను అందించడంతోపాటు శరీర భాగాల్లో పేరుకుపోయిన విష, వ్యర్థ వాయులను బయటకు పంపించడంలో ఊపిరితిత్తులు ఎంతో సహాయం చేస్తాయి. వీటి వల్ల శరీరంలోని క్రిములు బయటకు వెళ్లిపోతాయి. దీని వల్ల అనారోగ్యాలు రాకుండా ఉంటాయి. అయితే ప్రస్తుతం చాలా మంది ఊపిరితిత్తుల సమస్యలతో అవస్థలు పడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. ముఖ్యంగా కాలుష్యం వల్ల చాలా మందికి ఊపిరితిత్తుల సమస్యలు వస్తున్నాయి. గాలి కాలుష్యం కారణంగా ఊపిరితిత్తులు వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. అలాగే పొగ తాగడం లేదా పొగ తాగేవారి పక్కన ఉండడం, దీర్ఘకాలికంగా మందులను వాడడం, మరీ చల్లగా ఉండే ఆహారాలను తీసుకోవడం, జంక్ ఫుడ్ అధికంగా తినడం వల్ల కూడా ఊపిరితిత్తుల వ్యాధులు వస్తున్నాయి. అయితే మనం రోజూ తీసుకునే ఆహారంలో పలు మార్పులు చేసుకుంటే దాంతో ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

**బెర్రీ పండ్లు, సిట్రస్ ఫలాలు..:** మనం రోజువారి ఆహారంలో వివిధ రకాల బెర్రీ పండ్లను తింటుంటే ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్‌బెర్రీలు బెర్రీ పండ్ల జాబితాకు చెందుతాయి. కనుక వీటిని రోజూ తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, ఆంథోసయనిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచడంలో ఎంతో దోహదం చేస్తాయి. అలాగే సిట్రస్ ఫలాలను రోజూ తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. నారింజ, నిమ్మ, గ్రేప్ ఫ్రూట్ ఈ జాబితాకు చెందుతాయి. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇది ఊపిరితిత్తుల్లో ఉండే కణాల వాపులను తగ్గిస్తుంది. దీని వల్ల ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. ఊపిరితిత్తుల పనితీరు మెరుగు పడుతుంది.

**క్యాప్సికం, యాపిల్..:** ఎరుపు, పసుపు లేదా నారింజ రంగులో ఉండే క్యాప్సికంలను తింటున్నా ఉపయోగం ఉంటుంది. వీటిల్లో విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇది ఊపిరితిత్తుల పనితీరును మెరుగు పరుస్తుంది. సీవోపీడీ అనే ఊపిరితిత్తుల వ్యాధి ఉన్నవారికి ఇవి ఎంతగానో ఉపశమనాన్ని అందిస్తాయి. అలాగే రోజూ ఒక యాపిల్‌ను తింటున్నా కూడా ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగు పడుతుంది. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఊపిరితిత్తుల కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. ఊపిరితిత్తుల పనితీరు మెరుగు పడేలా చేస్తాయి. కనుక ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ ఒక యాపిల్‌ను తప్పనిసరిగా తినాలి.

**చేపలు, పసుపు..:** వారంలో కనీసం 2 సార్లు చేపలను తింటున్నా కూడా ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఊపిరితిత్తుల పనితీరును మెరుగు పరచడంలో సహాయం చేస్తాయి. అలాగే రోజూ రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కాస్త పసుపు కలిపి తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇక అల్లం లేదా వెల్లుల్లిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. ఈ రెండింటిలోనూ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. దీని వల్ల ఊపిరితిత్తుల ఇన్ ఫెక్షన్ తగ్గుతుంది. ఇలా ఆయా ఆహారాలను తరచూ తీసుకుంటుంటే ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.



# కాకులకే ఎందుకు పిండం పెట్టాలి ?

తిరుమల,: మహాలయంలో అంటే పితృపక్షాల సమయంలో మనం కాకులకు ఆహారం ఎందుకు పెడతాము? మన పూర్వీకులు కాకులుగా మారారా? అయితే ఇంతటి అల్ప పక్షిగా ఎందుకు మారారు? ఏదైనా పెద్ద స్థాయిలో ఉన్న పక్షిగా ఎందుకు మారలేదు?'అని భక్తుడొకరు పరమాచార్య స్వామివారిని అడిగాడు. స్వామివారు ఒకసారి చిరునవ్వి, 'తమిళంలో మనం కాకిని 'కాకా' అని పిలుస్తాము. ఇక ఏదైనా ప్రాణిని మనం అవి చేసే శబ్దాలతో పిలుస్తామా? పిల్లిని 'మ్యావ్' అని, చిలుకలు కికి అంటాయి కాబట్టి వాటిని 'కికి' అని పిలుస్తామా? లేదు! కాకిని దాని అరుపుతో పిలుస్తాము. అదే దాని ప్రత్యేకత. క అంటే కాపాత్తు (కాపాడు), రక్షించు అని అర్థం. కనుక నువ్వు కాకికి ఆహారం పెట్టి 'కా కా' అని పిలిస్తే, కాపాడు అని పితృదేవతలని అడిగినట్టు!విరివిగా ఉంటాయి, ఏది పడితే అది తింటాయి కాబాట్టి కాకిని నువ్వు అల్పపక్షి అంటున్నావు. కాకి ఎంత గొప్పదో ఇప్పుడు చెబుతాను విను. అది బ్రహ్మముహూర్తంలో లేస్తుంది. కా కా అని అరచి నిన్ను నిద్రలేపుతుంది. ఒక్కోసారి కోళ్ళు సరిగ్గా సమయానికి లేవవు. కాని కాకి సరైన సమయానికి లేస్తుంది. అది కాకా అని అరుస్తూ నీ జపానికి సరైన సమయమైన బ్రహ్మముహూర్తంలో నిన్ను నిద్రలేపుతుంది.అది పూజకు సరైన నిర్దేశం. అంతేకాక, దానికి ఆహారం దొరికితే ఇతర కాకులను పిలుస్తుంది. ఆహారాన్ని పంచుకుని తినండి అని మనకు తెలిపే వేరే ప్రాణుల్లో కనపడని ఒక ప్రత్యేకక లక్షణం కలిగినది. మరలా సాయంత్రం నిద్రకు ఉపక్రమించే ముందు, మరలా కాకా అని అంటుంది. ఆ రోజు జరిగిన అన్ని విషయాలకు భగవంతునికి కృతజ్ఞతగా. అలాగే, కాకులు సూర్యాస్తమయం తరువాత ఏమీ తినవు. ఇది శాస్త్రములు చెప్పిన ఉత్తమమైన విషయం కూడా. ఇది ఎంతమంది పాటిస్తున్నారు?కనుక నాకు తెలిసి కాకి అల్ప ప్రాణి కాదు. అది మనకు ఎంతో నేర్పుతుంది. అందుకే పితృ దేవతలు కాకి రూపంలో వస్తారు. మరొక్క విషయం.. కేవలం మహాలయం లోనే కాదు, ప్రతిరోజూ కాకికి ఆహారం పెట్టు. కాకి మనకు అద్వైతాన్ని కూడా నేర్పుతుంది.నువ్వు పెట్టిన ఆహారాన్ని చూడగానే కాకి ఎంతో సంతోషపడి ఆ ఆహారాన్ని స్వీకరిస్తుంది. అది తినడం చూడడం వల్ల నువ్వు కూడా ఆనందాన్ని పొందుతావు. కనుక ఇరువురు ఆనందంగా ఉంటారు. ఇద్దరూ భగవత్ స్వరూపులే! అని తెలిపారు.

# శరీరంలో కఫం అధికంగా చేరి అవస్థలు పడుతున్నారా..? అయితే ఈ చిట్కాలను పాటించండి..!



వాతావరణం చల్లగా ఉన్నప్పుడు లేదా సీజన్ మారినప్పుడు, చల్లని ఆహారాలను తీసుకున్నప్పుడు శరీరంలో సహజంగానే కఫం చేరుతుంది. దీన్నే శ్లేష్మం అని కూడా అంటారు. సాధారణంగా చాలా మంది తరచూ చల్లని ద్రవాలను తాగుతుంటారు. దీని వల్ల కఫం అధిక మొత్తంలో తయారవుతుంది.

ఇది ఇబ్బందులకు గురి చేస్తుంది. శరీరంలో కఫం అధికంగా చేరడం వల్ల ముక్కు దిబ్బడతోపాటు దగ్గు, జలుబు వస్తాయి. కొందరికి జ్వరం వస్తుంది. చిన్నారులకు అయితే కఫం తరచూ వస్తుంది. కొన్ని రకాల మందులను వాడడం వల్ల కూడా ఈ సమస్య ఉంటుంది. కొందరికి కఫం శరీరంలో ఎల్లప్పుడూ ఉంటుంది. దీంతో వారు దగ్గుతూ ఉంటారు. లేదా తరచూ జలుబు చేస్తుంటుంది. అయితే శరీరంలో కఫం అధికంగా ఉన్నవారు పలు చిట్కాలను పాటిస్తుంటే ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు. దీంతో శ్వాసకోశ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది.

**హెర్బల్ టీలు, సూప్‌లు..:** శరీరంలో కఫం అధికంగా ఉన్నవారు రోజూ గోరు వెచ్చని నీళ్లను తాగుతుండాలి. అల్లం, కమోమిల్, పెప్పర్‌మింట్ వంటి హెర్బల్ టీలను సేవిస్తున్నా ఫలితం ఉంటుంది. గోరు వెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి తరచూ తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. వీటి వల్ల శరీరంలో కఫం కరిగిపోతుంది. అలాగే చికెన్ సూప్ లేదా కూరగాయల సూప్‌ను తాగుతుండాలి. వీటిల్లో ఉండే ఎలక్ట్రోలైట్స్ వల్ల కఫం కరుగుతుంది. అలాగే కఫాన్ని కరిగించడంలో అల్లం కూడా మేలు చేస్తుంది. ఇందులో యాంటీ హిస్టామైన్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి అధికంగా ఉన్న కఫాన్ని బయటకు పంపించడంలో సహాయం చేస్తాయి. అలాగే ఉల్లిపాయలు, వెల్లుల్లి కూడా ఈ సమస్యను తగ్గిస్తాయి. రోజూ ఉదయాన్నే రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

**ఉల్లి, వెల్లుల్లి, పసుపు..:** రోజూ ఆహారంలో పచ్చి ఉల్లిపాయలను తింటున్నా మేలు జరుగుతుంది. వెల్లుల్లి, ఉల్లిపాయల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. దీని వల్ల శరీరంలో అధికంగా కఫం ఉత్పత్తి కాకుండా అడ్డుకోవచ్చు. అలాగే మన వంట ఇంట్లో ఉండే పసుపు కూడా ఈ సమస్య నుంచి మనల్ని బయట పడేలా చేస్తుంది. పసుపులోనూ శక్తివంతమైన యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి ఊపిరితిత్తుల వాపులను తగ్గిస్తాయి. దీంతో శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. పాలలో పసుపు కలుపుకుని రాత్రి పూట తాగుతుంటే ఉపయోగం ఉంటుంది. పసుపును గోరు వెచ్చని నీటిలో వేసి కలిపి కూడా తాగవచ్చు. అలాగే తరచూ కారం తినే వారిలోనూ కఫం చేరదు. ఎండు మిర్చి లేదా ఎండు కారం తింటే క్యాప్సెయిసిన్ అనే సమ్మేళనం అధికంగా లభిస్తుంది. ఇది శరీరంలోని కఫాన్ని కరిగిస్తుంది. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులను తొలగిస్తుంది. దీంతో శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

**ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు..:** ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. చేపలు, అవిసె గింజలు, చియా విత్తనాలు, వాల్ నట్స్, అవకాడోలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శ్వాసనాళాల వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల కఫం కరిగిపోతుంది. శ్వాస సరిగ్గా లభిస్తుంది. ముక్కు దిబ్బడ, జలుబు నుంచి సైతం ఉపశమనం పొందవచ్చు. అలాగే అధిక కఫం ఉన్నవారు తరచూ పైనాపిల్‌ను తింటుంటే ఉపయోగం ఉంటుంది. ఇందులో ఉండే బ్రొమెలెయిన్ అనే ఎంజైమ్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. ఇది మ్యుకోలైటిక్‌గా కూడా పనిచేస్తుంది. కనుక పైనాపిల్‌ను తింటుంటే కఫాన్ని కరిగించుకోవచ్చు. ఇలా ఆయా చిట్కాలను పాటిస్తూ ఆహారాలను తీసుకుంటుంటే శరీరంలోని అధిక కఫాన్ని కరిగించుకుని శ్వాసకోశ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.



# మాటిమాటికీ మౌత్ వాష్?!

దంత సంరక్షణ కోసం రోజుకు రెండుసార్లు బ్రష్ చేసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. కానీ, సమయాభావం వల్ల చాలామంది ఒక్కసారే కానిచ్చేస్తుంటారు. మరికొందరు రాత్రిపూట 'మౌత్ వాష్'ను ఆశ్రయిస్తుంటారు. అయితే, ఇలా ప్రతిరోజూ మౌత్ వాష్‌తో నోటిని శుభ్రం చేసుకోవడం మంచిదికాదని డెంటిస్టులు హెచ్చరిస్తున్నారు. మౌత్ వాష్ అనేది రెగ్యులర్‌గా వాడాల్సిన ఉత్పత్తి కాదని డెంటిస్టులు చెబుతున్నారు. నోటిలో, దంతాలలో ఏదైనా సమస్య ఉన్నప్పుడు మాత్రమే దీనిని వాడాలని సూచిస్తున్నారు. చాలా రకాల మౌత్ వాష్‌లు ఆల్కహాల్‌తో తయారవుతాయి. అది నోటిలో లాలాజల ఉత్పత్తిని తగ్గిస్తుంది. రెగ్యులర్‌గా వాడితే నోరు పొడిబారుతుంది. లాలాజల ఉత్పత్తి తగ్గడం వల్ల నోటిలో బ్యాక్టీరియా అధికంగా పెరుగుతుంది. మరికొన్ని రకాల మౌత్‌వాష్‌లలో 'క్లోరెక్సిడైన్' అనే మందును వాడుతారు. ఇది నోటిలోని బ్యాక్టీరియా, శిలీంధ్రాలు, వైరస్‌లను చంపుతుంది. దీర్ఘకాలంలో దంతాలపై మరకలను ఏర్పరుస్తుంది. మౌత్‌వాష్‌ను రోజూ ఉపయోగిస్తే.. నోటిలో ఉండే మంచి బ్యాక్టీరియా కూడా నశిస్తుంది. మౌత్‌వాష్‌లోని రసాయనాలు.. చాలాసేపటి వరకు నోటినే అంటిపెట్టుకొని ఉంటాయి. తినే ఆహారపు రుచిని ప్రభావితం చేస్తాయి. ఆల్కహాల్ ఎక్కువగా ఉండే మౌత్‌వాష్‌లను రెగ్యులర్‌గా వాడితే.. దంతక్షయం వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

ఎప్పుడు వాడాలి?: మౌత్ వాష్ ఒక సహాయక ఉత్పత్తి మాత్రమే! బ్రషింగ్, ఫాగింగ్‌కు ఏమాత్రం ప్రత్యామ్నాయం కాదు. నోటి అనారోగ్యం, చిగుళ్ల వాపు, నోటి దుర్వాసన, అధిక క్యావిటీల్లాంటి సమస్యలు ఉన్నపుడే మౌత్ వాష్‌ను వాడాలి. అదికూడా వైద్యుల సిఫారసు మేరకే! అందులోనూ ఆల్కహాల్ లేని మౌత్ వాష్ వాడటం బెటర్. కేవలం 20 - 30 సెకన్ల పాటు మాత్రమే దీనిని వాడాలి. చిన్న పిల్లలు మౌత్ వాష్ వాడటం మంచిదికాదు.

# సైనస్ సమస్య ఉన్నవారు పాటించాల్సిన అద్భుతమైన చిట్కాలు..

వాతావరణం చల్లగా ఉన్నప్పుడు లేదా చల్లని ఆహారాలను తీసుకున్నప్పుడు సైనస్ సమస్య ఉన్నవారికి తీవ్ర ఇబ్బందులు కలుగుతాయి. సైనస్ ఉంటే విపరీతమైన నొప్పి వస్తుంది. దీని వల్ల తీవ్రమైన అవస్థలను ఎదుర్కొంటారు. సైనస్ సమస్య ఉన్నవారు సహజంగానే వైద్యులు ఇచ్చే మందులను వాడుతారు. యాంటీ బయాటిక్స్‌తోపాటు నొప్పిని, కఫాన్ని తగ్గించే మందులను వాడుతారు. సైనస్ సమస్య వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. డస్ట్ అలర్జీ, రసాయనాలు లేదా ఇతర పదార్థాల వల్ల సైనస్ వస్తుంది. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు లేదా చల్లని ద్రవాలను తాగినప్పుడు కూడా సైనస్‌ను ఎదుర్కొంటారు. ఈ క్రమంలో నాసికా మార్గాలు, శ్వాస నాళాలు వాపులకు గురవుతాయి. దీంతో ఇన్‌ఫెక్షన్ వస్తుంది. గొంతులో, తలలో నొప్పి, ముఖం నొప్పి, ముక్కు, చెవులు, దంతాల్లో నొప్పిగా ఉండడం, జ్వరం, ముఖం వాపులకు గురవడం, ముక్కు దిబ్బడ, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే సైనస్ ఉన్నవారు డాక్టర్ల ఇచ్చే మందులను వాడడంతోపాటు పలు ఇంటి చిట్కాలను పాటించడం వల్ల ఎంతగానో ఉపయోగం ఉంటుంది.

పుదీనా ఆకుల నీళ్లు..: సైనస్ ఉన్నవారు చల్లని ద్రవాలను తాగకూడదు. చల్లని వాతావరణంలో ఉన్నప్పుడు ముక్కు, చెవులు, తల భాగాలను కవర్ చేసేలా క్యాప్‌లను ధరించాలి. వేపుళ్లు, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ తినకూడదు. విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారాలను తింటుంటే ఉపశమనం లభిస్తుంది. విటమిన్ ఎ ఎక్కువగా క్యారెట్లు, యాపిల్స్, టమాటా, బ్రోకలీ, పాలు, నారింజ, అవకాడో, పనీర్ వంటి ఆహారాల్లో లభిస్తుంది. వీటిని తినడం వల్ల సైనస్ ఉన్నవారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. అలాగే సైనస్ ఉన్నవారు ద్రవాహారాన్ని ఎక్కువగా తీసుకోవాల్సి ఉంటుంది. శరీరంలో ద్రవాలను సమతుల్యంలో ఉండేలా చూసుకోవాలి. దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. తలనొప్పి, సైనస్ రాకుండా అడ్డుకోవచ్చు. ఇక సైనస్ సమస్య ఉన్నవారు పుదీనా ఆకుల నీళ్లను ఆవిరి పడుతుంటే ఎంతో ఉపశమనం లభిస్తుంది. ఒక పాత్రలో బాగా మరుగుతున్న నీటిని తీసుకుని అందులో కొన్ని పుదీనా ఆకులను వేయాలి. అనంతరం దాని నుంచి వచ్చే ఆవిరిని బాగా పీల్చాలి. ఇలా రోజుకు 2 సార్లు చేస్తుంటే ఫలితం ఉంటుంది.

జలనేతి..: సైనస్ ఉన్నవారు వేడి వేడి సూప్‌లను తరచూ తాగుతుండాలి. నాన్ వెజ్ తినేవారు అయితే చికెన్ సూప్ తాగాలి. వెజిటేరియన్లు వెజిటబుల్ సూప్‌ను తాగాలి. దీని వల్ల కఫం కరిగిపోతుంది. ముక్కు దిబ్బడ, తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాస సరిగ్గా పీల్చుకుంటారు. ఇక సైనస్ ఉన్నవారు జలనేతి అనే ప్రక్రియను అనుసరించాలి. దీని వల్ల సైనస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. జలనేతి అనేది ఒక యోగా ప్రక్రియ. ఇందులో భాగంగా అర లీటరు నీటికి ఒక టీస్పూను సైంధవ లవణం గానీ అయోడిన్ లేని సముద్రపు ఉప్పును గానీ బాగా కలిపి బాగా మరిగించి గోరువెచ్చగా అయిన తరువాత జలనేతి కోసం ప్రత్యేకంగా తయారు చేసిన పరికరం (జల నేతి పోట్) ను ఉపయోగించి ముక్కులోని ఒక రంధ్రం ద్వారా నీటిని పంపితే ముక్కు మరొక రంధ్రం ద్వారా ఆనీరు బయటకు వచ్చేస్తుంది. దీంతో ముక్కులో ఉండే మలినాలన్నీ బయట కు వస్తాయి. శ్వాస ఇబ్బందులు తొలగిపోతాయి. సైనస్ నుంచి ఉపశమనం పొందుతారు. ముక్కు రెండు రంధ్రాలనూ ఇదే ప్రక్రియలో శుభ్రపరుచుకోవాలి. సాధారణంగా ముక్కు ద్వారా శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది కలిగినపుడు,ముక్కు దిబ్బడలేదా ఆస్తమాతోబాధ పడుతు న్నప్పుడు, సైనసైటిస్ ఉన్నప్పుడు ఉపశమనం కోసం ఈ యోగా ప్రక్రియ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ ప్రక్రియను సాధన చేయడానికి ముందు గురువు వద్ద సలహాలు, సూచనలను తీసుకోవాలి.



యాపిల్ సైడర్ వెనిగర్..: ఇక సైనస్ సమస్యను తగ్గించడంలో యాపిల్ సైడర్ వెనిగర్ కూడా ఎంతగానో పనిచేస్తుంది. ఇది మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. సైనస్ నొప్పులను తగ్గించడంలో సహాయం చేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో అర టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ ను కలిపి తాగాలి. ఇలా రోజుకు ఒకసారి తాగుతుండాలి. దీని వల్ల సైనస్ నుంచి బయట పడవచ్చు. అల్లంతో తయారు చేసిన కషాయాన్ని రోజుకు 2 సార్లు తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. లేదా ఒక టీస్పూన్ అల్లం రసం, ఒక టీస్పూన్ తేనెను కలిపి రోజుకు 3 సార్లు తీసుకోవాలి. ఇది సైనస్ నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. అలాగే కారం, మసాలాలు ఉన్న ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. వారంలో కనీసం 2 సార్లు ఇలాంటి ఆహారాలను తీసుకోవాలి. దీని వల్ల కఫం అంతా కరిగిపోతుంది. సైనస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఆయా చిట్కాలను పాటిస్తుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది.

# గణేష్ ను పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు సునీల్ రెడ్డి..



**టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్**

ఇటీవల తీవ్ర గుండె నొప్పితో అస్వస్థతకు గురై కరీంనగర్ లో ఓ ప్రైవేట్ హాస్పిటల్లో బైపాస్ సర్జరీ ఆపరేషన్ చేయించుకుని ఇంటికి వచ్చిన పెద్దపెల్లి జిల్లా మంథని సిఐటియు కార్మిక సంఘం నాయకుడు బూడిద గణేష్ ను బుధవారం పరామర్శించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, వారితో పాటు మంథని పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సబ్బని సంతోష్ ముద్రాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్ పట్టణ ఓ బి సి మోర్చా అధ్యక్షుడు గుడ్ల గురువేష్ ఉన్నారు.

# ఎంక్వైరీ ప్రక్రియను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..

**ఎమ్.లక్ష్మి - ప్రత్యక్ష సాక్షి (కూకట్ పల్లి)**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రయ కాలనీ లో నిర్వహిస్తున్న ఆన్లైన్ ద్వారా కొత్తగా పెన్షన్ దరఖాస్తు చేసుకున్న వారు తప్పనిసరిగా చేయించుకోవలసిన ఎంక్వైరీ ప్రక్రియను డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఆగస్టు నెలనుండి ఆన్లైన్ విధానం ద్వారా కొత్తగా పెన్షన్ అప్లై చేసుకున్న వారు తప్పనిసరిగా ఎంక్వైరీ ని పూర్తిచేసుకోవాలని అన్నారు. ఇందు కొరకు మీ దగ్గరలో ఉన్న క్రింది సూచించిన కేంద్రాలకు మీరు స్వయంగా వెళ్లి మీరు దరఖాస్తు చేసుకున్నప్పుడు సమర్పించిన అన్ని పత్రాలను తీసుకునివెళ్ళి ఎంక్వైరీ విధానాన్ని పూర్తిచేసుకోవాలని తెలియచేశారు. ఎంక్వైరీ ప్రక్రియ మొత్తం పూర్తయిన తరువాత నూతనంగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ పెన్షన్ త్వరలో వస్తుందని హామీ ఇచ్చారు.



కేంద్రాలు వివరాలు : శంషిగూడ వార్డ్ ఆఫీస్, దత్తాత్రయ కాలనీ సాయిబాబా టెంపుల్, అల్విన్ కాలనీ ఫేస్ 2 కామ్యూనిటీ హాల్. ఈ కార్యక్రమంలో సి .ఓ ముస్తఫా, బి.ఎల్.ఓ లు, బి.ఎల్. ఎ లు తదితరులు పాల్గొన్నారు.

# కమీషన్‌లు వస్తేనే పనులు చేయిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆరోపణ



**టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి మంథని రూరల్**

మంథని నియోజకవర్గంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కమీషన్‌లు ముట్టి తేనే అభివృద్ధి పనులు చేస్తాడని, లేకుంటే పనులు అర్ధాంతరంగానే ఆగిపోతా యని చెప్పడానికి కాటారం వెజ్ నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణామే నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాటారం మండల కేంద్రంలో బుధవారం నూతనంగా నిర్మిస్తున్న వెజ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను ఆయన సందర్శించారు.

ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ ఏడాది క్రితం కాటారం కేంద్రంలో వెజ్ నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణం కోసం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శిలాఫలకం వేసి శంఖుస్థాపన చేశాడని తెలి పారు. ఏడాది గడిచినా ఈ పనులు పూర్తి చేయక పోవడం అవమానమని ఆయన అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాటారం మండల ప్రజలు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు మెజార్టీ ఇస్తారని, అలాంటి మండల ప్రజల కోసం చేసిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమం లో కాటారం బిఆర్ఎస్ పార్టీ మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్కండేయ మందిర నిర్మాణానికి విరాళం అందించిన కస్తూరి రాజ్ కుమార్..

**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలో బుధవారం హైదరాబాదులో నివాసం ఉంటున్న మెట్ పల్లి వాస్తవ్యులుహాహాకస్తూరి రాజ్ కుమార్ తండ్రి లింగయ్య అక్షరాల ముప్పైఒక్క వేల రూపాయలు 31,000హాహావిరాళంగా ఇచ్చి శ్రీ శివ భక్త మార్కండేయ మందిర పునర్నిర్మాణంలో శాశ్వత సభ్యులుగా సభ్యత్వం తీసుకోవడం జరిగింది. పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం మాట్లాడుతూ వీరికి వీరి కుటుంబ సభ్యులకు శ్రీ శివభక్త మార్కండేయ శ్రీ శక్తి గణపతి శ్రీ వల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిఅనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాంహాహాఉ



పాధ్యక్షులు సంకు ఆనంద్ సహాయ కార్యదర్శి గంగుల ప్రసాద్ ప్రచార కార్యదర్శి గజం రవిహాహాద్యావనపల్లి గణేష్, కార్యవర్గ సభ్యులు గురూడు హన్మాండ్లు, మిట్టపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి ప్రేమికుడు గట్టు కృష్ణమూర్తిని ఘనంగా సన్మానించిన పట్టణ బిజెపి



**టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి మంథని రూరల్**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం నీ పురస్కరించుకుని ఈ నెల రోజులుగా జరుగుతున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంథని పట్టణంలో అనేక సంవత్సరాలుగా సమాజ సేవ నిర్వహిస్తూ తన సొంత ఖర్చులతో మొక్కలు నాటుతూ, రోడ్లపై గుంతలను సిమెంటుతో పూడుస్తూ, స్కూల్ పిల్లల్లో ప్రకృతి పరిరక్షణలోమొక్కల ఆవశ్యకత ను అనేక కార్యక్రమాల్లో వివరిస్తూ ప్రస్తుత సమాజంలో ప్లాస్టిక్ మహమ్మారితో ప్రజల ఆరోగ్యాలకు జరుగుతున్న అనర్ధాలను అర్థమయ్యేలాగా అనేకసందర్భాలలో వివరిస్తూ తమ పూర్తి శేష జీవితమే ఈ సమాజ సేవకు అంకితం చేసిన పెద్దపెల్లి జిల్లా మంథని ముద్దుబిడ్డ ప్రకృతి ప్రేమికుడు రిటైర్డ్ ఉద్యోగస్తుడు గట్టు.కృష్ణమూర్తి, ని బుధవారం మంథని పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమక్షంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ భూమిపై మనుగడ సాగిస్తున్న ప్రతి జీవికి ప్రకృతి ఎంతగానో సహకరిస్తుందని ఈ ప్రకృతిని నాశనం చేస్తే అది ప్రతి జీవి జీవనానికి వినాశనమవుతుందని. మనుషుల మైనటువంటి మనం విచక్షణతో ఈ ప్రకృతిని పలు విధాలుగా సంరక్షించుకోవాలి అని . ప్రస్తుతం ప్రపంచాన్ని కలవర పెడుతున్నటువంటి ఎన్నో ప్రభావం గాని మరియు రాబోవు కాలంలో సంభవించే ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలను గాని తట్టుకోవాలంటే ప్రకృతి పరిరక్షణ కు మంథని జనం నడుం బిగించాలని దీనిని ప్రతి ఒక్కరు ఒక యజ్ఞం లాగా చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమానికి పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్ అధ్యక్షత వహించగా జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగోజు శ్రీనివాస్,సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్ నారమల్ల కృష్ణ, మాజీ పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్ పట్టణ ఉపాధ్యక్షులు బొల్లంపల్లి లక్ష్మణ్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు గుడ్ల గురువేష్,పట్టణ కోశాధికారి వొడ్నాల శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

# శ్రీ ముక్తీశ్వర ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా రేవెల్లి రాకేష్ ఏకగ్రీవ ఎన్నిక

**కాళేశ్వరం, ప్రత్యక్ష సాక్షి**

మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ ముక్తిశ్వర ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు గా రేవెల్లి రాకేష్‌ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కోండ్ర తిరు పతి గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు రేవెల్లి రాకేష్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పాత్రికేయుల ఐక్యతను కాపాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యక్షులు కోండ్ర తిరు పతి గౌడ్ మాట్లాడుతూ పాత్రికేయుల సంక్షేమం కోసం అందరితో కలిసి పనిచేస్తానన్నారు. ప్రధాన కార్యదర్శిగా మేకల మహేష్, సంయుక్త కార్యదర్శిగా బడికెల మహేందర్, రేవెల్లి రాజబాపు,



కోశాధికారిగా రెవెల్లి రాజశేఖర్, కార్యవర్గ సభ్యులుగా నగునూరి శేఖర్, తాళ్లపల్లి రాజశేఖర్, దుగ్యాల రామ్, గాడిచర్ల కిషన్, కొండగొర్ల సంతోష్ లు ఎన్నికైనారు. నూతన కమిటీకి పలువురు పాత్రి కేయులు, ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# అతి త్వరలోనే వేలేరు మండ లానికి గోదావరి జలాలు..

## మాజీ ఉపముఖ్యమంత్రి.. స్టేషన్ ఘనపురం ఎమ్మెల్యే కడియం





**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

గండి రామారం ఎత్తిపోతల పథకం ద్వారా అతి త్వరలోనే వేలేరు మండలానికి గోదావరి జలాలు తీసుకువచ్చి రెండు పంటలకు సాగు నీరు అంది స్తానని మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘన పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు.వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి- షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా వేలేరు మండలానికి సంబందించిన 04గురు కల్యాణ లక్ష్మి -షాదీ ముబారక్ లబ్ధిదారులకు 4లక్షల 464రూపాయల విలువగల చెక్కులను అలాగే 09మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు 3లక్షల 49వేల 500 రూపా యల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. అనంతరం ఇటీవల జరిగిన దుండగుల దాడిలో తీవ్రంగా గాయపడి చికిత్స తీసుకొని విశ్రాంతి తీసుకుంటున్న వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మురావత్ లక్ష్మణ్ నాయక్ ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని తగిలిన గయాల ను పరిశీలించారు.

నిందితు లకు కఠిన శిక్ష పడే విధానంగా చూస్తామని అన్నారు. అధైర్య పడవద్దని ఎమ్మెల్యేగా నేను కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే పీచర గ్రామానికి చెందిన శివరాత్రి వెంకటలక్ష్మి ఇటీవల మరణించగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు.ఆ తర్వాత ధర్మ సాగర్ మండలం నారాయణగిరి చెందిన పింగిలి మణెమ్మ ఇటీవల మరణించగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతీ పథకం అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడుతు న్నాయని అన్నారు. పేద వర్గాల గురించి ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. రాష్ట్రంలో మొదటి సంవత్సరంలో 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్లు, ఇప్పుడు రెండో సంవత్సరం 2లక్షల 50వేల ఇల్లు మొత్తం 7లక్షల ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం రికార్డ్ సృష్టించిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన 8లక్షల కోట్ల అప్పుకు మిత్తిలు కడుతూ ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా గత ప్రభుత్వ పథకాలను కొన సాగిస్తూనే 6గ్యారెంటీల అమలులో భాగంగా అనేక కొత్త పథకాలను ప్రవేశ పెట్టి నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి చేరుతున్నాయని వెల్లడించారు. 7వేల 800కోట్ల రైతు భరోసా నిధులను 75లక్షల మంది రైతుల ఖాతాలలో జమ చేసినట్లు వెల్లడించారు. ఏది ఏమైనా యాసంగి పంటలకు గండి రామారం లిఫ్ట్ -1పనులు పూర్తి చేసి వేలేరు మండలానికి గోదావరి జలాలు తీసుకువచ్చి రైతులకు సాగు నీరు అందిస్తానని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం ఉండాలని, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి..

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఓపి సేవలకు సంబంధించిన రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు. ఎంత మంది వైద్యులు, సిబ్బంది ఉన్నారు, ఎంతమంది విధులకు హాజరయ్యారని అడిగి తెలుసుకున్నారు. ఆన్లైన్ లో నమోదు చేసిన అటెండెన్స్ ని కలెక్టర్ పరిశీలించారు. మీ ప్రమాణం యాప్ లో ఏయే వివరాలు నమోదు చేస్తున్నారని అడిగారు. లాబొరేటరీ రూమును పరిశీలించి ఏ ఏ పరీక్షలు చేస్తున్నారని వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషెంట్ వార్డు ను కలెక్టర్ సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న పేషంట్ల తో వైద్య సేవలు గురించి ఆరా తీశారు. వారి ఆరోగ్య సమస్య లను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... ప్రాథమిక ఆరోగ్య



కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది అందు బాటులో ఉండి మెరుగైన వైద్య సేవలను అందించాల న్నారు. ఆరోగ్య కేంద్రంలో అందించే వైద్య సేవలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మేఘన, తహసిల్దార్ కోమి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాయిని ఆదేశాలతో డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు : డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇన్‌చార్జ్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, 60వ డివిజన్ అధ్యక్షులు నవీన్‌తో కలిసి డివిజన్‌లోని పలు కాలనీలను సందర్శించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కాలనీల్లో పర్యటించి స్థానిక ప్రజలను కలిసి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా స్థానికంగా నెల కొన్న మౌలిక వసతులు, ప్రజలకు సంబంధించిన పలు సమస్యలను ప్రజలు డాక్టర్ రామకృష్ణ దృష్టికి తీసుకువ చ్చారు.ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ సంబంధిత అధికారులతో మాట్లాడి వారితో కలిసి సమస్యలను తెలుసుకున్నారు . ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి కూడా సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.కాంగ్రెస్ నాయకులు అందరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసు కుని, సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేస్తారని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శివ, శ్రీనివాస్, కమల్, సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

# దైవ సన్నిధిలో దివ్యమైన సేవలు అందిస్తాం

## శ్రీ లక్ష్మీనారాయణ ఆలయ కమిటీ అధ్యక్షుడు వంగల తిరుమలేష్

**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

శ్రీ లక్ష్మీనారాయణ దైవ సన్నిధిలో భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడు వంగల తిరుమలేష్ అన్నారు. ఇటీవల ఆలయ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన తిరుమలేష్‌ను హిందుత్వ శ్రేష్ఠ వర్ధని, మంథని విద్యార్థి యువత సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమ అధ్యక్షుడు కొండేల మారుతి మాట్లాడుతూ ఆధ్యాత్మిక శక్తి, సంపద మేళవించిన మంత్రపురి మంథని భక్తి చరిత్రలో శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం ధార్మిక స్రవంతిని నిరంతరం కొనసాగిస్తోందన్నారు. మంథని గడ్డకు ఉన్న పవిత్ర ప్రశస్తిని కాపాడుతూ, రానున్న పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ప్రజల అండదండలతో సేవా కార్యక్రమాల్లో తగిన భూమిక పోషిస్తామని తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వంగల తిరుమలేష్‌ను యువత, విద్యార్థులు, హిందుత్వ శ్రేయోభిలాషులు శాలువాతో




సత్కరించి అభినందనలు తెలిపారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని ఆకాంక్షించారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com